Series **G7DEF**

**Set – 4**

ప్రశ్న-పత్ర కోడ్
**Q.P. Code** **11**

రోల్ నం.
**Roll No.**

అభ్యర్థులు ప్రశ్నపత్రం కోడ్‌ను సమాధానపత్రం యొక్క శీర్షిక పుటలో రాయాలి.
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్య సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్న పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **17** questions.
- **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు
*Time allowed : 3 hours*

మొత్తం మార్కులు : *80*
*Maximum Marks : 80*

**General Instructions :**

1. Question paper is divided in **4** Sections.
2. It has **17** questions.
3. Section – A has **1** question from **1** to **1**.
4. Section – B has **2** questions from **2** to **3**.
5. Section – C has **7** questions from **4** to **10**.
6. Section – D has **7** questions from **11** to **17**.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

1. ప్రశ్నపత్రంలో **4** విభాగాలున్నాయి.
2. ఇందులో మొత్తం **17** ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో **1** నుండి **1** వరకు మొత్తం **1** ప్రశ్న ఉంది.
4. విభాగం – B లో **2** నుండి **3** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో **4** నుండి **10** వరకు మొత్తం **7** ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో **11** నుండి **17** వరకు మొత్తం **7** ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం – 'ఎ' (Section – A)

1. క్రింది గద్యాంశాలను చదివి, ఒక దానికి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **5 × 2 = 10**

(A) పూర్వం ఇద్దరు రాజులు యుద్ధానికి దిగారు. ఓడిన రాజు తన రాజ్యాన్ని వీడి, అడవుల్లోకి పారిపోయాడు. అక్కడే ఆధ్యాత్మిక చింతనతో కాలం గడుపు తున్నాడు. గెలిచిన రాజు ఆ ఉత్సాహంతో యజ్ఞం చేసి దానధర్మాలు చేయాలని తలపెట్టాడు. అనుకోకుండా, అక్కడ యాగధేనువు మరణించింది. అది అశుభ సూచన. యజ్ఞాన్ని ఎలా పూర్తిచేయాలో తెలియక ఆ రాజు తికమక పడ్డాడు. నగర పురోహితుల్ని సంప్రదిస్తే ఆ ధర్మ సూక్ష్మం తెలిసినవాడు

ఓడిపోయిన రాజేనని తేలింది. ధర్మసంకటం నుంచి గట్టెక్కించగలవాడు ఆయనేనని నిశ్చయమైంది. గెలిచిన రాజు ఏ మాత్రం సందేహించకుండా ఓడిన రాజు వద్దకు వెళ్లి, యజ్ఞాన్ని పరిపూర్తి చేయాలని అర్థించాడు. ఆయనా ఏ శషభిషలకూ తావు లేకుండా ధర్మనిర్ణయం కోసం ముందుకొచ్చాడు. శత్రువుకు సహకరించాడు. ఆ ఇద్దరు రాజులూ ఆర్షధర్మ నిర్వహణ విషయంలో అహంకారాల్ని త్యజించారు. వారి కథే – శ్రీకృష్ణదేవరాయల 'ఆముక్తమాల్యద' లోని ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం సారాంశం. సమాజం అనే ధర్మసౌధం పటిష్ఠంగా నిలిచేందుకు భారతీయ ప్రాచీన సాహిత్యం ఎంతగా తోడ్పడిందో, ఈ ఉదాహరణ చూస్తే ఇట్టే అర్థమవుతుంది. ఈ కథలో ఓడిన రాజు ఖాండిక్యుడు. గెలిచిన వాడు కేశిధ్వజుడు. కథచివర గొప్పమలుపు ఒకటుంది. తన యజ్ఞ సంపూర్తికి సహకరించిన ఖాండిక్యుడికి గురు దక్షిణగా ఏది కావాలన్నా ఇస్తానని కేశిధ్వజుడు ప్రకటిస్తాడు. అది సంప్రదాయం. ఓడిన రాజుకు ఓర్మి ఎంత ప్రధానమో గెలిచిన రాజుకు సంయమనం, ధర్మ సంప్రదాయ పరిరక్షణ అంతే అవసరం. ఈ అవకాశాన్ని చేజిక్కించుకున్న ఖాండిక్యుడు తాను కోల్పోయిన రాజ్యం తిరిగి గురుదక్షిణగా కావాలన్నా ఇచ్చేయడానికి కేశిధ్వజుడు సిద్ధపడతాడు. ఇక్కడే ఓచిత్రం చోటు చేసు కుంటుంది. రాజ్యసంపద అయాచితంగా వచ్చిపడుతున్నా ఖాండిక్యుడు కాదంటాడు. తనకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించాలని, అదే కేశిధ్వజుడి నుంచి తాను కోరుకునే గురుదక్షిణ అని ప్రకటిస్తాడు. ఖాండిక్యుడి నిర్ణయం కేశిధ్వజుణ్ని విస్మయానికి గురిచేస్తుంది. ఆయన ఆలోచన ఏమిటో తెలుసుకోవాలని అనిపిస్తుంది. అప్పుడు ఖాండిక్యుడు అంటాడు. రాజ్యభోగాలు కేవలం భౌతిక సంపదలు. వాటిని కష్టంతో శారీరక శ్రమతో సాధించుకోవాలి. అంతేగాని, అవి అయాచితంగా లభించాలని కోరుకో కూడదు. కష్టపడి సాధిస్తేనే, వాటి

విలువ తెలుస్తుంది. నాకంటే బలవంతుడి చేతిలో ఓడిపోయాను. అందులో సిగ్గు పడాల్సింది ఏముంటుంది ? తిరిగి పుంజుకొని ధర్మమార్గంలో, క్షాత్రంతో నారాజ్యాన్ని నేను తిరిగి చేజిక్కించుకోవాలి. అది ఒప్పుతుంది గాని, దొడ్డిదారిన పొందితే పాపమవుతుంది అని బదులిస్తాడు ఖాండిక్యుడు !

ఆముక్తమాల్యదలోని ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం – ఆ కావ్యానికి గుండెకాయ వంటిది.

**ప్రశ్నలు :**

(i) ఓడిపోయిన రాజ్యాన్ని తిరిగి సంపాదించుకోవాలంటే ఏ ముండాలి ?

(A) కోపం (B) మోసం చేసే గుణం

(C) క్షాత్రం (D) సిగ్గు

(ii) కేశిధ్వజోపాఖ్యానం ఏ గ్రంథం నుండి గ్రహించబడినది ?

(A) కృష్ణదేవరాయలు (B) ఆముక్తమాల్యద

(C) గురుదక్షిణ (D) పైవేవికాదు

(iii) ఓడిపోయిన రాజు పేరు ఏమిటి ?

(A) ఖాండిక్యుడు (B) రాజ్యభోగాలు

(C) కేశిధ్వజుడు (D) పైవన్నీ

(iv) ధర్మసూక్ష్మం తెలిసిన రాజు ఎవరు ?

(A) ఖాండిక్యుడు (B) బ్రహ్మజ్ఞాని

(C) కేశిధ్వజుడు (D) పైవన్నీ

(v) ఆముక్తమాల్యదలోని ఖాండిక్య కేశిధ్వజోపాఖ్యానం – ఆ కావ్యానికి ఏ అంగము వంటిది ?

(A) కాలేయము (B) మకుటం

(C) గుండెకాయ (D) పైవేవికాదు

**లేదా (OR)**

(B) సామాజిక విషయాల్లో ఆనాటి సాంఘికదురాచారాలపై సమరభేరి మోగించిన నవయుగ వైతాళికుడు రాజా రామ్మోహన్ రాయ్ . స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీరుడు – భర్త చితిపైననే సజీవంగా భార్యను కూడా దహనం చేసే సతీ సహగమనం అనే దురాచారాన్ని తీవ్రంగా ఖండించాడు. శిశుహత్యలు, బాల్యవివాహాలు, బహుభార్యత్వం నిర్మూలనకు విశేషంగా ప్రచారం చేసాడు.

స్త్రీ కి విద్య అవసరమని వాదించాడు. వితంతు వివాహాలకోసం కృషిచేశాడు. స్త్రీలకు ఆస్తి, వారసత్వ హక్కులు కోరాడు. ఈయన ప్రమేయంతోనే నాటి గవర్నర్ జనరల్ విలియం బెంటింక్ ప్రభుత్వం 1829లో సతీసహగమనం, దురాచారాన్ని, శిశు హత్యలను నిషేధించింది. రామ్మోహన్ రాయ్ మానవ సమానత్వాన్ని ప్రబోధించాడు. కుల వ్యవస్థను తిరస్కరించాడు. భారతీయులలో అంటరానితనం, అప్రజాస్వామ్యం, అమానుషమని పేర్కొన్నాడు.  సమకాలీన జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను రామ్ చక్కగా అర్థం చేసుకున్నాడు. భారతీయుల అనైక్యతకు మూలకారణం కులవ్యవస్థని ఉద్ఘాటించాడు.

ఆంగ్ల విద్యను ప్రోత్సహించడానికి కలకత్తాలో నివసిస్తున్న డేవిడ్ హేర్ అనే స్కాట్లాండ్ గడియారాల వ్యాపారి 1817 లో హిందూ కాలేజీని స్థాపించాడు. అతడిని రాయ్ ప్రోత్సహించాడు. తరువాత అది ప్రెసిడెంట్ కళాశాలగా మారింది.

రాజా రామ్మోహన్ రాయ్ జన్మస్థలం బెంగాల్ లోని రాధా నగరం. ఈస్ట్ ఇండియా కంపెనీలో కొంతకాలం ఉద్యోగిగా చేశాడు. క్రైస్తవ, ఇస్లాం, బౌద్ధ జైన మత గ్రంథాలు చదివి వాటి సారాంశాలను అర్థం చేసుకున్నాడు. మానవాళి అంతా వసుధైక కుటుంబం. ప్రజలందరూ ఆ కుటుంబం శాఖలే అని, అన్ని దేశాల మేధావులు విశ్వమానవ

సౌభ్రాతృత్వాన్ని, విశ్వమానవ శ్రేయోభివృద్ధిని సాధించడంలో ఎలాంటి అడ్డంకులు ఎదురైనా అధిగమించాలి అనీ, వారిలో పరస్పర స్నేహ సహకారాలు అందించడానికి ప్రోత్సహించాలనీ రామ్మోహన్ రాయ్ గట్టిగా నమ్మి ప్రచారం చేశారు.

**ప్రశ్నలు :**

(i) హిందూ కాలేజీని స్థాపించింది ఎవరు ?

(A) డేవిడ్ హేర్ (B) రామ్మోహన్ రాయ్

(C) విలియం బెంటింక్ (D) గవర్నర్ జనరల్ రెస్ట్

(ii) రాజా రామ్మోహన్ రాయ్ ఏ మత గ్రంథాలు చదివారు ?

(A) క్రైస్తవ (B) ఇస్లాం

(C) బౌద్ధ, జైన (D) పైవన్నీ

(iii) భారతీయులలో అనైక్యతకు మూల కారణం ఏమిటి ?

(A) బాల్య వివాహాలు (B) స్త్రీ విద్య లేకపోవడం

(C) కులవ్యవస్థ (D) సతీసహగమనం

(iv) రాజా రామ్మోహన్ రాయ్ ఎక్కడ జన్మించారు ?

(A) స్కాట్లాండ్ (B) బెంగాల్

(C) గుజరాత్ (D) ఇంగ్లాండ్

(v) సతీ సహగమనం, శిశుహత్యలు, దురాచారాలను నిషేధించింది ఎవరు ? ఎప్పుడు ?

(A) 1817, లార్డ్ మెకాలే (B) 1817, డేవిడ్ హేర్

(C) 1829, విలియం బెంటింక్ (D) వీరెవరు కాదు

## విభాగం – 'బి' (Section – B)

2. క్రింది విషయాన్ని గురించి వివరిస్తూ, మిత్రుడుకి / మిత్రురాలికి లేఖ రాయండి. **1 × 5 = 5**

"కర్నూలు లోని కేశవ మెమోరియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 'శరత్' తమ పాఠశాలలో జరిగిన "మాతృభాషా దినోత్సవం" గురించి వివరిస్తూ, మదనాపురంలోని సావిత్రీబాయి ఫూలే 'బాలుర' పాఠశాలలో చదువుతున్న తనమిత్రుడు ప్రవీణ్ కు రాసినట్లుగా" లేఖ రాయండి.

**లేదా (OR)**

'రాజమండ్రి' నివాసి గోవిందు "రక్తదాన ఆవశ్యకతను గురించి వివరిస్తూ, తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో నివసిస్తున్న తన మిత్రుడు 'సత్యంకు' రాసినట్లుగా" లేఖ రాయండి.

3. క్రింది వానిలో ఏదైనా **ఒక అంశాన్ని** గురించి సుమారు **200** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 × 8 = 8**

(i) వాతావరణ కాలుష్యం

(ii) వార్తాపత్రికలు

(iii) క్రీడలు – లాభాలు

(iv) వృత్తి విద్యలు

## విభాగం – 'సి' (Section – C) $4 \times 1 = 4$

4. సంధులకు చెందిన క్రింది వానిలో **నాల్గింటికి**, సరైన జవాబులను గుర్తించి రాయండి.

(i) "కర్మధారయములందు 'ము' వర్ణకమునకు పుం, పులగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) పుంప్వాదేశసంధి (B) పడ్వాదిసంధి

(C) రుగాగమసంధి (D) త్రికసంధి

(ii) "పడ్వాదులు" అనగా ?

(A) పడు, పట్టె, పాటు మొదలైనవి (B) ఏ, ఓ, అర్ లు

(C) ఐ, ఔ లు (D) ఆ, ఈ, ఏ లు

(iii) "కర్మధారయంబులందు ఉత్తునకచ్చు పరమగునపుడు టుగాగమంబగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) పడ్వాదిసంధి (B) టుగాగమసంధి

(C) పుంప్వాదేశసంధి (D) రుగాగమసంధి

(iv) 'ఆ + చోట' కలిపి రాయగా ?

(A) అచోట (B) అచ్చుట

(C) అచ్చోట (D) ఆచ్చోట

(v) "వారుపోరు" ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) రుగాగమసంధి (B) పడ్వాదిసంధి

(C) గసడదవాదేశసంధి (D) పుంప్వాదేశసంధి

5. ఛందస్సుకు చెందిన క్రింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి.

"తెలివియొకింత లేని యెడదృప్పుడనైకరిభంగి సర్వమున్" **4 × 1 = 4**

(i) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలం (D) మత్తేభం

(ii) పై పద్యపాదంలోని గణాలు ఏవి ?

(A) భ, ర, న, భ, భ, ర, వ (B) న, జ, భ, జ, జ, జ, ర

(C) మ, స, జ, స, త, త, గ (D) స, భ, ర, న, మ, య, వ

(iii) 'అమ్మా! మన్నుదినంగ నే శిశువునో! యాఁకొంటినో వెఱ్ఱినో'? ఈ పద్యపాదంలో గల గురు, లఘువులను గుర్తించండి ?

(A) UIIUIUIIIUIIUIIUIUIU (B) IIIIUIUIIIUIIUIIUIUIU

(C) UUUIIUIUIIIUUUIUUIU (D) IIUUIIUIUIIIUUUIUUIU

(iv) మత్తేభం వృత్తపద్యంలో ఆరవ గణంలో గల గురు, లఘువులు?

(A) III (B) UUU

(C) IUU (D) UII

(v) ఉత్పలమాల వృత్త పద్యంలో పునరావృతం కాని గణాలు ఏవి?

(A) భ, ర (B) భ, వ

(C) ర, న (D) న, వ

6. సమాసాలకు చెందిన క్రింది వానిలో **రెండింటికి** సరైన జవాబులను గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) సమాసంలోని మొదటి పదం సంఖ్యావాచకమైతే అది ఏ సమాసం ?

(A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం

(C) రూపక సమాసం (D) బహువ్రీహి సమాసం

(ii) 'విద్యాధనము' ఈ పదం ఏ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) రూపక సమాసం (D) బహువ్రీహి సమాసం

(iii) 'ఉభయపదార్థ ప్రధానమైనది' ఏ సమాసం ?

(A) రూపక సమాసం (B) బహువ్రీహి సమాసం

(C) ద్విగు సమాసం (D) ద్వంద్వ సమాసం

7. అలంకారాలకు చెందిన క్రింది వానిలో **రెండింటికి** సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) "ఆ నగరమందలి మేడలు చుక్కలను తాకుచున్నవి" ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) అతిశయోక్తి అలంకారం (B) క్రమాలంకారం

(C) ఉపమాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

(ii) "ఉపమానమునకును, ఉపమేయమునకును సామ్యము చెప్పుటను" – ఏ అలంకారం అంటారు ?

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) ఉపమాలంకారం

(C) క్రమాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

(iii) "యథాసంఖ్యాలంకారానికి" మరొక పేరు ?

(A) అతిశయోక్తి అలంకారం (B) క్రమాలంకారం

(C) ఉపమాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

8. క్రింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో నాల్గింటికి సరైన జవాబులను గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) 'కనువిప్పుకలుగుట'

(A) బుద్ధి లేకుండుట (B) బుద్ధి తెచ్చుకొనుట

(C) మతి లేకుండుట (D) మనసు లేకుండుట

(ii) "ఉడతాభక్తి"

(A) సహాయం చేయక పోవడం (B) మంచి మాటలు చెప్పడం

(C) చేతనైన సహాయం చేయడం (D) ఉడతను ప్రేమగా చూడడం

(iii) 'చీకుచింతాలేకపోవడం'

(A) తప్పించుకోలేని పరిస్థితి (B) నిరుత్సాహం చెందడం

(C) ఎటువంటిబాధలు లేకపోవడం (D) అదృష్టవంతుడు కావడం

(iv) "కళ్ళునెత్తికెక్కుట"

(A) పొగరుగా ఉండుట (B) వగరుగా ఉండుట

(C) నీరసంగా ఉండుట (D) జాగ్రత్తగా ఉండుట

(v) "అశనిపాతం"

(A) వర్షం పడ్డట్లు (B) రాళ్ళు పడ్డట్లు

(C) తోకచుక్క పడ్డట్లు (D) పిడుగు పడ్డట్లు

9. క్రింది సామెతలకు చెందిన ప్రశ్నలలో **రెండింటికి** సరైన జవాబులను గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

(i) "తడి గుడ్డలతో గొంతుకోయడం"

(A) దారుణంగా హత్య చేయడం (B) చెప్పనట్లు చేయడం

(C) నమ్మించియోసం చేయడం (D) నమ్మకంగా ఉండడం

(ii) "పిచ్చుక మీద బ్రహ్మాస్త్రము"

(A) కష్టాల్లో ఇరుక్కోవడం

(B) బలహీనుల మీద చూపించే బల ప్రదర్శన

(C) సొంత ప్రతిభ లేక పోవడం

(D) చేస్తున్న పనిలో తొందరపాటు లేక పోవడం

(iii) "పిండి కొలది రొట్టె"

(A) క్రమశిక్షణతో ఉండడం (B) శ్రమకొలది ఫలితం

(C) సంపదను నిల్వచేయడం (D) కావలసినంత ఆహారం

10. క్రింది పదాలలో **రెండింటికి** సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. **2 × 1 = 2**

(i) "కన్ను"

(A) ముక్కు, అనునాసికం (B) నోరు, ఆస్యము

(C) నేత్రం, నయనం (D) చెవి, కర్ణము

(ii) "తరువు"

(A) వృక్షము, చెట్టు (B) బిలం, కలుగు

(C) భూమి, నేల (D) గిరి, అద్రి

(iii) "పులి"

(A) పుండరీకము, వ్యాఘ్రం (B) సింహం, కేసరి

(C) అశ్వము, పంచాక్షరి (D) పెద్దపులి, ఐరావతము

## విభాగం – 'డి' (Section – D)

11. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు, జవాబు రాయండి. **1 × 2 = 2**

(i) ఉపన్యాసం ఎప్పుడు రసాభాస అవుతుంది ?

(ii) జీవని తనకు ఇష్టమైన అంశాల పట్ల ఎలా స్పందించేదో రాయండి.

12. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు, క్లుప్తంగా జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) 'బతుకు గంప' పాఠ్యభాగ సారాంశాన్ని సంక్షిప్తంగా సొంతమాటల్లో రాయండి.

(ii) ఏర్రాజుగారి సృజనాత్మకశక్తిని గురించి రాయండి.

13. క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) మాట్లాడగలశక్తి ప్రతిమానవుడికి ఉంది. ఆవాక్కుకు నేనుసాన పట్టాను.

(ii) ఎంత అమాయకమైన రోజులవి.

(iii) ఈ శుభాకాంక్షలు మీకే ఇది మీ విజయమే .

(iv) పుస్తకం చేత బడితే వేళ్ళకి అంటుకు పోవాలి.

14 క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థము రాయండి. **1 × 7 = 7**

(i) నీతి ప్రౌఢ విహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ,

ఖ్యాతిం జెందిన సంపదల్ నిలువనీ గాఢంబుగాసాగనీ

ఘాతం బప్పుడ పొందనీ నియతమైగానీ యుగాంతంబునన్

నీతి శ్లాఘ్యపదంబు దప్పరు గదా నిత్యంబు ధీరోత్తముల్

**లేదా OR**

(ii) నీతిందాన తలంచి చేయబనిగానీ కాకపోనీ బల

వ్రాతార్థాఢ్యతనెమ్మినుండ కొరు బ్రోవన్మంత్రియంచుం గుణా

తీతుం గుమ్మడికాయ యంతయగు ముత్తెంబై మనం బేర్పన

ట్లే తా నాతనిచేతిలో బ్రతుకువాడే యౌజుమీ మీదటన్

15. క్రింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి. **1 × 4 = 4**

(i) విద్యావంతులు ఎటువంటి గుణాలను కలిగి ఉంటారు ?

(ii) యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏంచేయాలి ?

16. క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

(i) గురుజనములకు బ్రీతిజేసెద ననఘా

(ii) పొరుగు వారికి పంచిపోవు తేనీగలు

(iii) శరమాగి కాడవిడుచు వింటివాడువోలె

(iv) చిరుదర హాసాలను చెరిపేయడమే యుద్ధం.

17. క్రింది వానిలో **రెండు** ప్రశ్నలకు, వ్యాసరూప సమాధానాలను రాయండి. **2 × 4 = 8**

(i) రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెలపండి.

(ii) సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్ళిన వృత్తాంతాన్ని తెలపండి.

(iii) 'సీతాపహరణం' గురించి రాయండి.

(iv) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

---